


# నల్లగొండ సత్యనిష్ఠ

నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి భువనగిరి

03 సోమవారం ఆగస్టు 2026 పేజీలు: 3


## సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో స్నేహితుల దినోత్సవ వేడుకలు



**కోదాడ - ఆగస్టు 02, (సత్యనిష్ట),** సూర్యాపేట జిల్లా తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈరోజు స్థానిక మున్సిపల్ కాంప్లెక్స్ కేంద్రంలో స్నేహితుల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. అలాగే నూతన సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. దీనిలో భాగంగా ఎస్, ఆర్, పి, టి , పట్టణంలో 43 వ వార్డుకు చెందిన నామ రాంబాయమ్మ కు సీనియర్ సిటిజన్ సభ్యత్వ నమోదు అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా పలువురు సీనియర్ సిటిజన్స్ అభినందనలు శుభాకాంక్షలు తెలిపినారు. జీవితంలో ఉద్యోగ రీత్యా ఎదురైన సమస్యలను, తోటి ఉద్యోగులు రిటైర్ అయిన కూడా అప్పటి జ్ఞాపకాలను నెమరు వేసుకొని ఆనందంతో గడపడం పూర్వ జన్మ సుకృతం అని ఇలాంటి మంచి రోజులు అందరి వెన్నంటే ఉండాలని మన స్ఫూర్తిగా కోరుకుంటూ ఈ యొక్క స్నేహితుల దినోత్సవాన్ని నిర్వహించుకోవడం చాలా చాలా అభినందనీయమని వారన్నారు. ఈ కార్యక్రమంలో దాచేపల్లి సుజాత, బిక్షమమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ అస్తిత్వం పోరాటం కోసమే బ్రాహ్మణ ఉద్యమకారుల వేదిక

**పాలకుర్తి --ఆగస్టు 2( సత్యనిష్ట )**

పాలకుర్తి సోమనాథుడు, పోతనామాత్యుడు, కాళోజీ చాకలి ఐలమ్మ, ప్రొఫెసర్ జయశంకర్ లాంటివారు జన్మించిన పోరుగడ్డ అయినటువంటి ఓరుగల్లు జిల్లాలో ప్రప్రదమ సమావేశం నిర్వహించడంలో ఆంతర్యం ఏమిటంటే వారి వారసత్వాన్ని భవిష్యత్తు తరాలకు అందించడమే అని వేదిక సుస్పష్టం చేసింది. తెలంగాణ బ్రాహ్మణ అస్తిత్వం పోరాటం కోసమే తెలంగాణ బ్రాహ్మణ ఉద్యమకారుల వేదికగా ఉస్మానియా యూనివర్సిటీలో చుక్కా రామయ్య చేతుల మీదుగా ఆశీర్వాదం తీసుకొని ఏర్పడింది. ఉద్యమ కార్యాచరణలో భాగంగా తెలంగాణ బ్రాహ్మణ ఉద్యమ కారుల వేదిక తెలంగాణ బ్రాహ్మణ ఏకతా కోసం తెలంగాణ బ్రాహ్మణ ఐక్యవేదికగా పరిణామం చెందబోతుంది అని వేదిక ప్రముఖులు తెలియజేశారు. భవిష్యత్తులో 1000 మంది రాష్ట్ర నాయకులతో ఈ దేశ చరిత్రలోనే న భూతో న భవిష్యత్తు అన్న రీతిలో ఒక మెగా జంబో కమిటీని ఏర్పాటు చేసి తెలంగాణ బ్రాహ్మణ సౌభాగ్యంతో పాటు తెలంగాణ బహుజన సంక్షేమ కోసం తెలంగాణ బ్రాహ్మణులు అంతా కలిసి పనిచేయాలని దామాషా పద్ధతిలో తమకు దక్కాల్సిన వాటా కోసం పోరాడుతూనే సబ్బండ వర్గాలతో కలిపి తెలంగాణ ప్రపంచంలోనే నెంబర్ వన్ చేయడానికి ముందుకు సాగుతామని సమావేశంలో పాల్గొన్న అందరూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. తెలంగాణలో నామినేట్ పదవుల్లో గాని మిగతా భవిష్యత్తులో జరిగే ఎన్నికల విషయంలో కానీ కేవలం తెలంగాణ భూమి పుత్రులకు మాత్రమే అవకాశం ఇవ్వాలని అలాగే నిజాయితీగా కాంగ్రెస్ పార్టీ పక్షాన నిలబడి ప్రచారం చేసిన అసలు శిష్యులు కాంగ్రెస్ కార్యకర్తలకు మాత్రమే స్థానాలు ఇవ్వాలని పార్టీలో ఫిరాయించినటువంటి దొంగలకు, సీమాంధ్ర పెత్తందారులకు, వలస వాదులకు పెద్దపీట వేయడం తగదని ప్రభుత్వాన్ని కోరింది. తెలంగాణ



బ్రాహ్మణ ఉద్యమకారుల వేదిక తెలంగాణ అస్తిత్వాన్ని గౌరవించే వేరే రాష్ట్రాల నుంచి ఇక్కడ సరైన ప్రతి బ్రాహ్మణులను కడుపులో పెట్టుకుంటుందని కాదని తెలంగాణ వాదాన్ని నీరసపరిచే చర్యలు చేసే వారి పట్ల కన్నెర్ర చేసి వారితో కధనానికి సిద్ధం పడుతుందని మన తెలంగాణ మన బ్రాహ్మణ్యం అనే నినాదాన్ని ముందుకు తీసుకెళ్తామని వక్తలు ప్రకటించారు. ముఖ్యంగా తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు విషయంలో ప్రభుత్వం నియమించిన చైర్మన్ మరియు వైస్ చైర్మన్ పట్ల వేదిక పూర్తి వ్యతిరేకతను ప్రకటించింది. తెలంగాణ భూమి పుత్రుడు ఎందరో ఉండగా అందులో కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసి అధికారంలోకి రావడానికి తమ వంతుగా అనేక సేవలు చేసినటువంటి అసలు శిష్యులు కాంగ్రెస్ కార్యకర్తలను తెలంగాణ ఉద్యమకారులను విస్మరించి సీమాంధ్ర నుంచి వచ్చిన వాళ్లకు పదవులు ఇవ్వడం తెలంగాణ అస్తిత్వాన్ని అగౌరపరిచినట్లే అని కాబట్టి ప్రభుత్వం వెంటనే తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఆ స్థానాలలో తెలంగాణ భూమి పుత్రుల తోటే పోరాట యోధులతోటే భర్తీ చేయాలని ప్రభుత్వానికి హితవు పలికింది. ముఖ్యంగా బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ప్రోత్సాహంతో విదేశాల్లో వెళ్లిన విద్యార్థులు వారికి సబ్సిడీ లోన్స్ రాక విదేశాల్లో అనేక కష్టాలు కష్టాలు కష్టాలు పడుతున్నారు కాబట్టి సత్వరం ప్రభుత్వం వారిని నిధులు విడుదల చేసి ఆదుకోవాలని డిమాండ్ చేసింది.ప్రపంచంలో ఉన్న బ్రాహ్మణులకు తెలంగాణ బ్రాహ్మణులకు చాలా తేడా ఉంది అని ఇక్కడ బ్రాహ్మణులు బహుజనహితం కోరడంలో ముందు ఉంటారని సబండ వర్గాలతో మమేకమవుతారు అని ఎప్పుడు స్నేహభావమే కోరుకుంటారు కానీ అగ్రకుల ఆధిపత్యం చూపించారని ఈమధ్య బాస్ అనే పేరుతో కొందరు ఆర్గనైజేషన్లు పెట్టి తెలంగాణ బ్రాహ్మణులు ఆధిపత్యంతో పని చేస్తారో అని అపప్రదను సమాజంలో పెంచే ప్రయత్నం చేస్తున్నారు అని దీని పట్ల తెలంగాణ బ్రాహ్మణులందరూ కూడా జాగ్రత్తగా వ్యవహరించి మన తెలంగాణ బ్రాహ్మణ మూలాలు ఉన్నటువంటి సంఘాలతో కలిసి నడవాలని యావత్తు తెలంగాణ బ్రాహ్మణ సమాజానికి ఈ వేదిక ద్వారా వక్తలు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు

1. డాక్టర్ యజ్ఞం పవన్ కుమార్ శర్మ
2. డాక్టర్ వింజమూరు సుధాకర్
3. పోచంపల్లి రమణారావు
4. అవునూరి రమణారావు
5. చకిరం నరసింహారావు
6. వోలేటి లక్ష్మణాచార్యులు
7. రామకృష్ణాచార్యులు
8. ఓలేటి వెంకటాచార్యులు
9. పోలంపల్లి రమణ శర్మ
10. పద్మావతి
11. శ్రీలత

వక్తలుగా పాల్గొన్నారు సుమారు వందమంది పైగా తెలంగాణ బ్రాహ్మణ ఉద్యమకారులు తొర్రూరు సమావేశం లో హాజరయ్యారు.

## షాకీర్ సాధించిన విజయాలు రాష్ట్రానికిగర్వకారణం



- **మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**నల్గొండ-ఆగస్టు 2:( సత్యనిష్ట)**

క్రీడాకారుడు షాకీర్ జాతీయస్థాయిలో బాడీ బిల్డింగ్, జూడో, రెజ్లింగ్ విభాగాలలో మూడు కాంస్య పతకాలు సాధించడం రాష్ట్రానికి గర్వ కారణమని రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమ టిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా క్రీడాకారున్ని శాలువా కప్పి, ప్రశంసాపత్రం అందజేసి అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో విజయాలు సాధించి తెలంగాణకు మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో స్ జిల్లా అధ్యక్షులు నాగిళ్ల మురళి,కార్యదర్శి జి.శేఖర్ రెడ్డి ,రాష్ట్ర నాయకులు చేపూరి నరసింహాచారి పాల్గొని షాకీర్‌ను అభినందించారు. క్రీడాకారులను ప్రోత్సహించడం సమాజ బాధ్యత అని, షాకీర్ వంటి ప్రతిభావంతులు యువతకు ఆదర్శంగా నిలుస్తారని పేర్కొన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో యూనియన్ నాయకులు, ఉద్యోగులు,క్రీడాభిమానులు పాల్గొని షాకీర్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలన్నింటిని భర్తీ చేయాలి

- **బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్**



**హైదరాబాద్-ఆగస్టు 2( సత్యనిష్ట)**

ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం న్యూ లక్ష్మీపురం గ్రామానికి చెందిన వేణు కుమార్ ఉద్యోగ నోటిఫికేషన్లు రావడం లేదని ఆత్మహత్య యత్నానికి ప్రయత్నించడం చాలా బాధాకరమని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ విచారం వ్యక్తం చేశారు.రాష్ట్రంలో నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం ఎన్నో ఆశలు పెట్టుకుని ఎదురుచూస్తునారనీ నోటిఫికేషన్లు విడుదల చేయడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు.నోటిఫికేషన్ల కోసం ఎదురు చూసి చూసి యువత నైరాశ్యం లోకి వెళు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.స్వయానా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గానికి చెందిన వేణు కుమార్ అనే నిరుద్యోగ యువకుడు ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల కాకపోవడం,ఉద్యోగావకాశాలు లేక తీవ్ర నిరాశకు గురై ఆత్మహత్యకు పాల్పడిన ఘటన అత్యంత బాధాకరమని అనరు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తూ సమగ్ర ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయాలని,నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలని డిమాండ్ లింగం గౌడ్ డిమాండ్ చేశారు.

## సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్‌కి వినతి



**విఆర్ పురం-సత్యనిష్ఠ**

పోలవరం జిల్లా గుండు గూడెం చింత రేగు పల్లి పోలవరం గోదావరి వల్ల జరిగే ప్రధాన మైన సమస్యలు పరిష్కరించాలని మాజీ సర్పంచ్ పిట్ట రామారావు రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు కొట్టం జయరాజు ఆర్ అండ్ ఆర్ కాలనీలు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి 18సం,,నిండిన వారి పేర్లు పిడిఎఫ్ వున్న కూడా ఆర్ అండ్ ఆర్ లో ఎలిజిబుల్ అని చూపిస్తున్నారని 30 కుటుంబాలకు ఇంటి వాల్యుయేషన్ పడలేదు అని తక్షణమే 30 కుటుంబాలకు ఇంటి వ్యాల్యూ వేషన్ ఇవ్వాలని 6.25 సెంట్లు భూమికి భూమి ఇంటి స్థలాలు కోరుకున్న చోట ఇవ్వాలని 2022 కాటఫ్ డేట్ కు సంబంధించి పిడిఎఫ్ లో కొన్ని పేర్లు పెళ్లి అయ్యిందని ఇన్ ఎలిజి బుల్ లో పెట్టారు వాటిని కూడా ఎలిజి బుల్ లిస్టులో పెట్టాలని చింత రేగు పల్లి గుండుగూడెం ఆదివాసి గిరిజన కుటుంబాలు 160 ఉన్నాయని మాకు గోదావరి తగ్గిన తర్వాత స్థలాలు చూడటానికి బస్సు ఏర్పాటు చేసి నా సమస్యలు పరిష్కారం చేయాలని కలెక్టర్ దినేష్ కుమార్ గారికి వినతి పత్రం అందజేశారు.

## ఎమ్మార్పీఎస్ మండల అనుబంధ సంఘాల విస్తృత స్థాయి సమావేశం

- **మాదిగ మహిళా సమైక్య చండూరు మండల అధ్యక్షురాలుగా "ఇరిగి కళ్యాణి మాదిగ" ఏకగ్రీవ ఎన్నిక**

చండూరు-సత్యనిష్ఠ



ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, మందకృష్ణ మాదిగ పిలుపు మరియు స్పష్టమైన ఆదేశాల మేరకు ఆదివారం రోజున చండూరు మండల కేంద్రంలోని మార్కెట్ యార్డు ప్రాంగణంలో ఎమ్మార్పీఎస్ మరియు దాని అనుబంధ సంఘాల ముఖ్య నాయకులు, కార్యకర్తల సమక్షంలో నిర్వహించిన ముఖ్య సమావేశంలో, మాదిగ మహిళా సమైక్య చండూరు మండల నూతన అధ్యక్షురాలుగా ఇరిగి కళ్యాణి మాదిగని నాయకులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు, రాబోయే రోజుల్లో చండూరు మండల వ్యాప్తంగా ఉన్న ప్రతి గ్రామంలోనూ మాదిగ మహిళల సంక్షేమం, వారి సామాజిక హక్కుల పరిరక్షణ మరియు ఎమ్మార్పీఎస్ ఆశయాల సాధన కోసం కళ్యాణి మాదిగ ముందుండి నడిపిస్తూ సంస్థను మరింత బలోపేతం చేస్తారని ఆకాంక్షించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన ఇరిగి కళ్యాణి మాదిగ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఈ బృహత్తర బాధ్యతను అప్పగించిన ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగకి, అలాగే తనకు సహకరించిన మండల నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు ఆమెను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు.

# నల్గొండ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు తేలుకుంట్ల చంద్రశేఖర్‌కు 'వ్యాపార సేవా ప్రవీణ' అవార్డు

- **సికింద్రాబాద్ హరిహర కళాభవన్‌లో స్వర్ణ ఘంటా కంకణంతో ఘన సత్కారం**

**చండూరు-సత్యనిష్ఠ**



స్వాతంత్ర్య దినోత్సవాల సందర్భంగా సికింద్రాబాద్‌లోని హరిహర కళాభవన్‌లో రుద్రాక్ష వైభవం పీఠం అనుబంధ సంస్థ 'లలిత కళా సమాఖ్య' ఆధ్వర్యంలో నిర్వహించిన పురస్కార ప్రదానోత్సవంలో, నల్గొండ జిల్లా చండూర్ గ్రామానికి చెందిన నల్గొండ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు తేలుకుంట్ల చంద్రశేఖర్‌ను 'వ్యాపార సేవా ప్రవీణ' అవార్డుతో ఘనంగా సత్కరించారు. తొమ్మిది రాష్ట్రాలకు చెందిన వివిధ రంగాల ప్రముఖులు హాజరైన ఈ వేడుకలో, చంద్రశేఖర్‌కు స్వర్ణ ఘంటా కంకణం తొడిగి, ప్రశంసా పత్రంతో పాటు అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనకు ఈ విశిష్ట పురస్కారం మరియు స్వర్ణ ఘంటా కంకణం అందించి, ప్రజా సేవా కార్యక్రమాలను మరింత ఉత్సాహంతో ముందుకు తీసుకెళ్లేలా ప్రోత్సాహాన్ని, స్ఫూర్తిని అందించిన లలిత కళా సమాఖ్య నిర్వాహకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే తన వ్యాపార, సామాజిక ప్రయాణంలో నిరంతరం సహకరిస్తున్న వ్యాపార ప్రముఖులకు, రాజకీయ నాయకులకు, సేవా సంస్థల ప్రతినిధులకు, మిత్రులకు, బంధువులకు మరియు శ్రేయోభిలాషులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

# కన్నుల పండువగా గ్రామదేవతల జలాభిషేక వేడుకలు

**కోదాడ - ఆగస్టు 2, (సత్యనిష్ట),** తెలంగాణ రాష్ట్రంపై వరుణ దేవుని కరుణా, కటాక్షంతో వర్షాలు సమృద్ధిగా కురవాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని కోరుతూ కోదాడ పట్టణంలోని శ్రీరంగా పురం 5, 6 వార్డుల మహిళలు భక్తి శ్రద్ధలతో సంప్రదాయ పూజలు నిర్వహించారు. ఆదివారం మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి స్థానిక రామాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా 'జై శ్రీరామ్, జై జై శ్రీరామ్ అంటూ మహిళలు చేసిన నినాదాలతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. అనంతరం జల బిందెలతో ఊరేగింపుగా వెళ్లిన మహిళలు నబిశిల (బొడ్రాయి)తో పాటు గ్రామ దేవతలైన ముత్యాలమ్మ, అంకమ్మ, కట్ట మైసమ్మ తల్లులకు బిందెలతో పవిత్ర జలాలను తెచ్చి జలాభిషేకాలు చేశారు. సమృద్ధిగా వర్షాలు కురిసి రైతాంగం పచ్చని పంటలతో విలసిల్లాలని,ఊరు, వాడ ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మ వార్లను ప్రార్థించారు. ఆధ్యాత్మిక వాతావరణంలో సాగిన ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కందుల కోటేశ్వర రావు, కందుల చంద్రశేఖర్, నాగేంద్రమ్మ, చిత్తలూరి శివయ్య, బెక్కం వెంకటేశ్వర్లు, వనపర్తి రామయ్య, వంక నాగేశ్వరరావు, చిత్తలూరి రజని, అగ్గడి హరిబాబు, పల్లా లక్ష్మయ్య, కందుల వెంకటేశ్వర్లు, షేక్ సైదా, భూమా పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# రోస్టర్ విధానాన్ని సవరించాలి

- **మాల మహానాడు నేషనల్ స్టీరింగ్ కమిటీ మెంబర్ గోలి సైదులు**

**నలగొండ ఆగస్టు 2( సత్యనిష్ఠ )**



జాతీయ మాలమహానాడు ఆధ్వర్యములో ఈనెల 8న నల్లగొండలోని గడియారం సెంటర్ వద్ద చేపట్టే మహా ధర్నా కు మాలలు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని జాతీయ మాల మహానాడు నేషనల్ స్టీరింగ్ కమిటీ మెంబర్ గోలి సైదులు పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని చందనపల్లి గ్రామంలో మహాధర్నకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పుట్టిన నాటి నుంచి నేటి వరకు పార్టీకి వెన్ను దండుగా ఉంటూ కాంగ్రెస్ ను భుజాల మీద మోస్తూన్నా మాలలను రేవంత్ రెడ్డి మోసం చేశాడని ఆరోపించారు. సుప్రీంకోర్టు తీర్పు మేరకు ఎస్సీ వర్గీకరణను అశాస్త్రీయంగా వర్గీకరించి మాలలకు తీరని అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఉన్న వర్గీకరణను రద్దు చేసి రోస్టర్ విధానాన్ని సవరించాలని డిమాండ్ చేశారు. మాలలంతా సంఘటితమై ఎస్సీ వర్గీకరణ రద్దు చేసే అంతవరకు పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఈ నెల 8న నిర్వహించే మాలల మహాదారులకు జిల్లా నలుమూలల నుంచి మాలలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కల్చరల్ ప్రోగ్రాం ఇన్చార్జి కూన యాదయ్య, పట్టేటి రవి, గంగుల యాదయ్య, సంద నాగరాజు, నీరుడు నాగయ్య, వల్కి నితిన్, సంద సాయి,శివ, సామ ఇస్సాకు, తెలగమల్ల గురు ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్ట్ 10న నిర్వహించే "జైల్ భరో" కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

- **సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం**

**భువనగిరి --ఆగస్టు 2 (సత్యనిష్ఠ)**

క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వ ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలపై , బిజెపి అవలంబిస్తున్న కార్పొరేట్ అనుకూల విధానాలను నిరసిస్తూ సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సీఐటీయూ ), అఖిల భారత కిసాన్ సభ, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘంల పిలుపు మేరకు 2026 ఆగస్టు 10న నిర్వహించనున్న దేశ వ్యాప్త "జైల్ భరో" కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక చౌటుప్పల్ లోని కందాల రంగారెడ్డి భవనంలో ఆగస్ట్ 10 న జరిగే జైల్ బరో కార్యక్రమం జయప్రదం కోరుతూ సి ఐ టి యు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి యండి పాషా అధ్యక్షతన మండల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కల్లూరి మల్లేశం, రైతు సంఘం రాష్ట్ర కమిటి సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటి సభ్యులు గంగదేవి సైదులు లతో కలిసి ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్ల అమలుకు నోటిఫై చేస్తూ, కార్మికులు సుదీర్ఘ పోరాటాలతో సాధించుకున్న హక్కులను కాలరాసిందని,రోజువారీ పని గంటలను 8 నుండి 12 గంటలకు పెంచడం, 'హైర్ ఉ ఫైర్' విధానాలు తీసుకురావడం, కనీస వేతనాలు, సామాజిక భద్రతను పక్కనబెట్టడాన్ని తీవ్రంగా నిరసించారు. 4 లేబర్ కోడ్లను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.




విదేశీ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల వల్ల దేశీయ వ్యవసాయోత్పత్తుల ధరలు పడిపోయి రైతులు దివాళా తీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సు చేసిన విధంగా పంటల వ్యయంపై 50 శాతం కలిపి మద్దతు ధరలు ఇవ్వాలని, రుణవిమోచన చట్టం చేయాలని డిమాండ్ చేశారు. 2005 మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి, దాని బడ్జెట్‌ను తగ్గించే కుట్రలను అడ్డుకోవాలని సూచించారు. వి బి జి రామ్ జి పథకాన్ని రద్దు చేసి పాత ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సవరణ బిల్లు-2025ను ఉపసంహరించుకోవాలని, ఉచిత విద్యుత్ రద్దు కుట్రలను నిలిపివేయాలని, అలాగే ఆహార భద్రతా చట్టంలో పేదలకు నాణ్యమైన బియ్యం కోత విధింపు చర్యలను విరమించుకోవాలని స్పష్టం చేశారు. దేశ స్వాతంత్ర్యం కోసం సాగిన 'క్విట్ ఇండియా' ఉద్యమ స్ఫూర్తితో, కార్పొరేట్ పెట్టుబడిదారులు మరియు మతోన్మాదులకు వ్యతిరేకంగా కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, ప్రజలు ఏకమై పోరాడాలని ఆయన కోరారు. ఆగస్టు 10న జరిగే జైల్ భరో ఆందోళనల్లో వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా ఉపాధ్యక్షులు గోశిక కరుణాకర్, ప్రజా సంఘాల నాయకులు చీరిక సంజీవరెడ్డి, ఆకుల ధర్మయ్య, బొడ్డు అంజిరెడ్డి, చింతల సుదర్శన్, చిమకండ్ల శ్రీరాములు, బత్తుల దాసు , కాలకుంట్ల శివ, జొన్నగంటి దేవయ్య, యాట బాలరాజు, రాపోలు పద్మ, చెరుకు లక్ష్మమ్మ, శ్రీనివాస్ రెడ్డి, యాట ముత్యాలు, పబ్బతి పుల్లయ్య, తూర్పు నూరి మల్లేశం, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, అంజయ్య, ఈ కృష్ణ తదితరులు పాల్గొనడం జరిగింది.